ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.07.2024 సమయం: 07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈ రోజు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్గిల్ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించి. విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పిస్తారు.
2. భారత జాతీయ ప్రధాన రహదారుల సాధికార సంస్థ ద్వారా 9 వేల 860 కిలోమీటర్ల పొడవైన ఐదు ఎక్స్ ప్రెస్ వేలు, 22 యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలను గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లుగా చేపట్టినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలియజేశారు.
3. భారతీయ జనతా పార్టీ - బీహార్, రాజస్థాన్‌లకు కొత్త అధ్యక్షులను, 6 రాష్ట్రాలకు ఇంఛార్జులను నియమించింది.
4. పారిస్ ఒలింపిక్స్ 2024 ఈ రోజు ప్రారంభం కానుంది.

---------------------

## PM- KARGIL TWEET

ఈ రోజు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ద స్మారకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందర్శించి విధి నిర్వజణలో ప్రాణ త్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పిస్తారు. ఈ రోజు ప్రతి భారతీయుడికి చాలా ప్రత్యేకమైన,

దేశాన్ని రక్షించే వారందరికీ నివాళులు అర్పించే రోజు అని ప్రధానమంత్రి మోదీ నిన్న ఒక సామాజిక మాధ్యమ పోస్టు లో పేర్కొన్నారు. షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ పనులు కూడా ఈ రోజు ప్రారంభమవుతాయని మోదీ తెలియజేశారు. ఈ 4.1 కిలోమీటర్ల పొడపైన జంట ట్యూబ్ టన్నెల్ నిము-పాడుమ్-దర్చా రోడ్‌లో దాదాపు పదిహేను వేల 800 అడుగుల ఎత్తులో లేహ్‌కు అనుసందానం చేస్తూ నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇదే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సొరంగం అవుతుంది.

**NSD**

-----------------------

**NADDA-KARGIL DIWAS**

కార్గిల్ యుద్ధం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన సంఘర్షణ అని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. మన సైనికులు తీవ్ర పరిస్థితులను ఎదుర్కొని శత్రుదేశమైన పాకిస్థాన్‌పై ధైర్యంగా పోరాడారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో సైన్యానికి సరిహద్దుకు అనుసంధానంగా డబుల్ లేన్ రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్ నుంచి లడఖ్‌కు సైన్యం ఒకటిన్నర రోజుల్లో చేరుకోగలదని నడ్డా తెలిపారు.

**NSD**

--------------------------

**LS-GADKARI NH**

భారత జాతీయ ప్రధాన రహదారుల సాధికార సంస్థ - NHAI ద్వారా మొత్తం తొమ్మిది వేల 860 కిలోమీటర్ల పొడవు కలిగిన ఐదు ఎక్స్ ప్రెస్‌వేలు, 22 యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలను గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లుగా తీసుకున్నట్లు కేంద్ర రోడ్డు

రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలియజేశారు. నిన్న లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. గడ్కరీ - ఎక్స్ ప్రెస్‌వేలు, యాక్సెస్ కంట్రోల్డ్ హైవేల ప్రాజెక్ట్ వ్యయం నాలుగు లక్షల 19 వేల 130 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. 2022-23లో 969 కిలోమీటర్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, 2023-24లో 612 కిలోమీటర్లు మంజూరు చేశామని చెప్పారు. కొత్త జాతీయ రహదారి ప్రాజెక్టుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేందుకు తమ మంత్రిత్వ శాఖ అన్ని ప్రయత్నాలు చేస్తోందని మంత్రి వివరించారు. అవసరమైన అనుమతులు, ఆమోదాల కోసం వివిధ స్థాయిలలో సంబంధిత భాగస్వాములతో నిరంతరం సమావేశాలు జరుగుతాయని గడ్కరీ చెప్పారు.

**NSD**

------------------------

**REV. BJP-NEW STATE CHIEFS**

భారతీయ జనతా పార్టీ - బీహార్, రాజస్థాన్‌లకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు దిలీప్ జైస్వాల్ ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి స్థానంలో బీహార్ రాష్ట్ర విభాగానికి కొత్త అద్యక్షులుగా నియమితులయ్యారు. రాజస్థాన్ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా రాజ్యసభ సభ్యుడు మదన్ రాథోడ్ - CP జోషి స్థానంలో నియమితులయ్యారు. బీజేపీ - ఆరు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్ లను కూడా నియమించింది. వారిలో అస్సాంకు హరీష్ ద్వివేది, చండీగఢ్‌కు ఎంపీ అతుల్ గార్గ్, లక్షద్వీప్, తమిళనాడుకు అరవింద్ మీనన్, రాజస్థాన్‌కు రాధా మోహన్ దాస్ అగర్వాల్, త్రిపురకు డాక్టర్ రాజ్‌దీప్ రాయ్ ఉన్నారు. విజయ రహత్కర్ రాజస్థాన్‌కు కో-ఇన్‌చార్జ్ గా వ్యవహరిస్తుండగా, తమిళనాడు కో-ఇన్‌చార్జ్ గా సుధాకర్ రెడ్డిని నియమించారు.

**NSD**

----------------------

**NEET- UG RESULT**

సవరించిన నీట్ యూజీ 2024 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA నిన్న విడుదల చేసింది. ప్రశ్నపత్రంలోని వివాదాస్పదమైన ఫిజిక్స్ ప్రశ్నకు సరైన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకుని సవరించిన ఈ ఫలితాలను విడుదల చేశారు. ఐఐటీ ఢిల్లీకి చెందిన నిపుణుల కమిటీ ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ఆప్షన్లలోని నాలుగో ఆప్షన్ సరైన సమాధానమని సూచించింది. విద్యార్థులు సవరించిన ఫలితాలను NTA అధికారిక వెబ్సైట్లో చూసుకోవచ్చు. నీట్ యూజీ పరీక్షలో వివాదాస్పద ప్రశ్నకు రెండు సరైన సమాధానాలను NTA సూచించడంతో ఐఐటీ డిల్లీకి చెందిన నిపుణుల బృందాన్ని వివాదాస్పద ప్రశ్నకు సరైన సమాధానం సూచించాల్సిందిగా సుప్రీంకోర్టు కోరిన సంగతి తెలిసిందే. నీట్ యూజీ 2024 పరీక్షను రద్దు చేసి మరోసారి నిర్వహించాలన్న పిటిషన్లను అపెక్స్ కోర్టు రద్దు చేసింది.

**NSD**

----------------------

**PARIS OLYMPICS**

పారిస్ ఒలింపిక్స్ 2024 ఈరోజు ప్రారంభం అవుతాయి. ప్రారంభ వేడుక పారిస్‌లోని సెయిన్ నది ఒడ్డున భారత కాలమానం రాత్రి 11 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రారంభ వేడుకల సందర్భంగా జరిగే పరేడ్ లో భారతదేశానికి శరత్ కమల్, పివి సింధు దేశ జెండాను చేత బూని ప్రాతినిధ్యం వహిస్తారు. భారతీయ అథ్లెట్లు సాంప్రదాయ దుస్తులు ధరిస్తారు. కాగా పారిస్ ఒలింపిక్ క్రీడలు ప్రారంభం

కావడానికి ఒకరోజు ముందే అంటే నిన్న భారత్ శుభారంభం చేసింది. మహిళల విలువిద్య బృందం విభాగంలో భారత జట్టు నాలుగో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించింది. ఈ విభాగంలో భారత జట్టు 1983 పాయింట్లు సాధించింది. 2046 పాయింట్లు సాధించిన దక్షిణ కొరియా మొదటి స్థానంలో నిలిచింది. చైనా, మెక్సికోలు వరుసగా .. రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. క్వార్టర్ ఫైనల్స్ లో భారత ఆర్చరీ జట్టు ఫ్రాన్స్ లేదా నెదర్లాండ్స్ జట్లతో తలపడుతుంది. వ్యక్తిగత మహిళల విలువిద్య విభాగంలో భారత ఆర్చర్లు అంకిత 11, భజన్ 22, దీపిక 23 వ ర్యాంకులు సాధించారు. పురుషుల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో మన దేశం నుంచి ధీరజ్ బొమ్మదేవర, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్ పతకం కోసం పోటీ పడుతున్నారు. కాగా రేపు జరిగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్ డ్ టీమ్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల, మహిళల ఈవెంట్‌ల లో భారత్ పతకాల కోసం పోటీ పడుతుంది.

**NSD**

---------------------

**WOMEN CRICKET ASIA CUP**

మహిళల ఆసియా కప్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు శ్రీలంకలోని రంగి దంబుల్లా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే సెమీస్‌లో బంగ్లాదేశ్‌తో - భారత్ తలపడుతుంది. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. గ్రూప్ ఎలో అగ్రస్థానంలో నిలిచిన భారత్, గ్రూప్ బిలో రెండో స్థానంలో నిలిచిన బంగ్లాదేశ్ తో పోటీపడుతుంది.

**NSD**

-------------------------

**SHUKLA MP-I 26.07.2024**

**PM-KARGIL VIJAY DIWAS**

Prime Minister Narendra Modi will visit Kargil War Memorial on the occasion of the 25th Kargil Vijay Diwas today. Mr Modi will pay homage to the soldiers who made the supreme sacrifice in the line of duty. In a social media post, Prime Minister said, it is a very special day for every Indian. He said, it is a day to pay homage to all those who protect the nation.

Mr. Modi also informed that the work will commence for the Shinkun La Tunnel Project today. Prime Minister will virtually carry out the first blast of the Shinkun La Tunnel Project. This project is important to improve connectivity to Leh, especially during bad weather. This 4.1 Kilometer long twin tube tunnel will be constructed at an altitude of around Fifteen thousand 800 feet on the Nimu-Padum-Darcha Road to provide all weather connectivity to Leh. Once completed, it will be the highest tunnel in the world. Shinkun La tunnel will not only ensure swift and efficient movement of our armed forces and equipment but also foster economic and social development in Ladakh.

**CB/SAKLEN/RAHISUDDIEN/0345**

**SHUKLA MP-I 26.07.2024**

**NADDA-KARGIL DIWAS**

BJP President and Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda has said that the Kargil War was a conflict of strategic significance in which our soldiers faced severe conditions and fought valiantly against the enemy Pakistan.

Addressing a Mashal Rally in New Delhi, Mr. Nadda stressed that despite the challenges, the Indian Army's strategic brilliance led to the triumph and the unfurling of the tricolor on Kargil's peak.

He said, under the leadership of Prime Minister Narendra Modi, the army has been provided with double-lane roads connecting to the border. He added that presently, the army can reach from Arunachal Pradesh to Ladakh within the one and half day. On the occasion, Mr. Nadda also inaugurated an exhibition based on the army and paid homage to the brave soldiers.

**CB/ABHISHEK/RAHISUDDIEN/0350**

**SHUKLA MP-II 26.07.2024**

**WOMEN CRICKET ASIA CUP**

In the Women's Asia Cup T20 Cricket, India will clash against Bangladesh in the semi-finals today at Rangiri Dambulla International Cricket Stadium in Sri Lanka. The match will start at 2 pm Indian Time.

Remaining unbeaten, India topped the Group A, while Bangladesh finished second in Group B.

Notably, India are looking for their fourth Women's T20 Asia Cup title.

CB/**BAIG/NET/0400**

**SHUKLA :: HK MP-I 26.07.2024**

**REV. BJP-NEW STATE CHIEFS**

Bharatiya Janata Party has appointed new state unit chiefs for Bihar and Rajasthan. According to a statement issued by the party, Dilip Jaiswal will be the new chief of the Bihar state unit. Mr Jaiswal, a member of the state Legislative Council, replaces Samrat Chaudhary, who is the Deputy Chief Minister now.

Rajya Sabha member Madan Rathore has been appointed the new President of Rajasthan BJP. He replaces Mr CP Joshi. The party has also appointed in-charges for six states. They include Harish Dwivedi for Assam, MP Atul Garg for Chandigarh, Arvind Menon for Lakshadweep and Tamil Nadu, Radha Mohan Das Agarwal for Rajasthan, and Dr. Rajdeep Roy for Tripura. **Ms** Vijaya Rahatkar will be co-in-charge for Rajasthan, while co-in-charge for Tamil Nadu will be Mr Sudhakar Reddy.

**IANS/0545**

**SHUKLA MP-II 26.07.2024**

**PARIS OLYMPICS**

Paris Olympics 2024 will start today. The Opening Ceremony will be held along the River Seine in Paris at 11 PM IST.

In a historic first, the opening ceremony will be conducted outdoors. The Parade of Nations will pass through some of Paris' iconic destinations, including Notre-Dame, Pont des Arts, and Pont Neuf, with around 100 boats set to carry an estimated 10,500 athletes. The parade will start from Austerlitz Bridge and culminate at the Trocadéro - the esplanade near the Eiffel Tower, where the final protocols will take place and the Olympic cauldron will be lit, all making for a unique Opening Ceremony.

The three-hour spectacle is set to take the world on a journey through Parisian history and architecture. Thomas Jolly, a French theatre director and actor, will oversee the proceedings as the artistic director.

**MANIK/NET/0505**